


2లో

# 25 వేల మందితో సిద్ధం సభకు సిద్ధం

- పోస్టర్లు ఆవిష్కరించిన ఎమ్మెల్యే కేపీ

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
మార్చి : 05 మంగళవారం సంపుటి : 28 సంచిక : 50

# పట్టణం లో జోరందుకున్న అన్నా ప్రచారం

- అడుగడుగునా జన నీరాజనం
- హారతులు పట్టి స్వాగతం పలికిన మహిళలు






అగ్ని న్యూస్, మార్కాపురం : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు మార్కాపురం పట్టణంలో నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచారం జోరందుకుంది. పట్టణం లోని,12,14, వార్డుల్లో అన్నా రాంబాబు సోమవారం సాయంత్రం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు చేయడం సీఎం జగన్ మోహన్ రెడ్డి తో మాత్రమే సాధ్యం అని అన్నారు.సంక్షేమ పథకాలు మీ ఇంటికి చేరితేనే వైకాపా కు ఓటెయ్యండి అని అన్నారు. 2లో

# వెలుగొండ పూర్తి చేసే ఎన్నికలకు వెళ్తాం

- ఇచ్చిన మాట నెరవేర్చిన సీఎం జగన్
- జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ తో కలిసి టన్నెల్ పరిశీలించిన తాటిపర్తి



2లో

# ముగ్గురు వార్డ్ మెంబర్లు రాజీనామా



- వైసీపీ లో తారస్థాయికి చేరిన వర్గ విభేదాలు
- ఎంపీపీ భర్త తీరుపై వ్యతిరేకత
- ఎంపీపీ దగ్గర బంధువు రాజీనామాతో కాక పుట్టిస్తున్న రాజకీయం

అగ్ని న్యూస్ తర్లుపాడు: మండల కేంద్రం తర్లుపాడు పంచాయితీ లో ముగ్గురు వార్డ్ మెంబర్లు తమ పదవులకు రాజీనామా చేశారు. ఎంపీడీఓ చంద్రశేఖర్ కు రాజీనామ పత్రాలను సమర్పించారు. రెండో వార్డ్ మెంబర్ షేక్ ఫాతిమ, ఎనిమిదివ వార్డ్ మెంబర్ బొప్పరాజు కొండయ్య, తొమ్మిదవ వార్డ్ మెంబర్ ఎరువ నారాయణమ్మ లు తమ వార్డ్ మెంబర్ పదవికి రాజీనామా చేయడం సంచలనం సృష్టించింది. వీరు ముగ్గురు కూడా వైసిపీ లో కీలక నేతలు. తమకే సంక్షేమ పథకాల్లో అన్యాయం జరిగితే, మా వార్డు ప్రజలకు ఇంకేమి న్యాయం చేస్తామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రెండవ వార్డ్ మెంబర్ ఫాతిమ మాట్లాడుతూ ఉండేందుకు గూడు కూడా లేక పోతే అధికారులు ప్రజాప్రతినిధులు ఇంటి స్థలం కొరకు ప్రదక్షిణలు చేసిన పట్టించుకోవడం లేదని వాపోయారు. 8లో

## రెడ్డి సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో చలివేంద్రం



అగ్ని న్యూస్,మార్కాపురం: రెడ్డి సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో కీ.శే.బి వెంకటరెడ్డి ధర్మపత్ని మల్లమ్మ జ్ఞాపకార్థం వీరి కుమారుడు బొచ్చు వీరారెడ్డి సుస్మిత సహకారంతో మార్కాపురం గడియార స్తంభం వద్ద చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మార్కాపురం నియోజకవర్గ కన్వీనర్ గుంటక సుబ్బారెడ్డి మాట్లాడుతూ వేసవి కాలంలో పేదల దాహం తీర్చే ఈ గొప్ప కార్యక్రమానికి సహకరించిన బొచ్చు వీరారెడ్డిని అభినందించారు.ముఖ్యఅతిథిగా పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ అబ్దుల్ రెహమాన్, నాల్గవ వార్డు కౌన్సిలర్ చప్పల్లి కనకదుర్గ, 8వ వార్డు కౌన్సిలర్ దొడ్డా భాగ్యలక్ష్మి, జెడ్పిహెచ్ హై స్కూల్ హెడ్మాస్టర్ మునగాల చంద్రశేఖర్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యురాలు గుంటక వనజాక్షి చెన్నారెడ్డి, రెడ్డి సంఘం మహిళా నాయకురాలు కంది ప్రమీలా రెడ్డి, పట్టణ అధ్యక్షులు తిరుమలరెడ్డి వెంకటరామిరెడ్డి, మండల అధ్యక్షులు కుందూరు రమణారెడ్డి ,గౌరవ అధ్యక్షులు వెన్న వెంకట్ రెడ్డి కార్యదర్శి బట్టగిరి శివారెడ్డి ,గోరంట్ల చిన్న వెంకటరెడ్డి , బత్తుల వెంకటరెడ్డి ,గుంటక భాస్కర్ రెడ్డి, కందుల లక్ష్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వెలుగొండ పూర్తి చేసే ఎన్నికలకు వెళ్తాం

అగ్ని న్యూస్,దోర్నాల: వెలుగొండ ప్రాజెక్టు పూర్తిచేసే ఎన్నికలకు వెళ్తామని, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన మాటను నెరవేర్చారని, అలాంటి వ్యక్తి మరోసారి ముఖ్యమంత్రి కావడం తథ్యమని ఎర్రగొండపాలెం నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. సోమవారం ఆయన జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ తో కలిసి మండలంలోని కొత్తూరు వద్ద గల పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్ట్ ను హెలిప్యాడ్ ను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెలుగొండ ప్రాజెక్టు పూర్తి కావడంపై హర్షం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకొని త్వరలో త్రాగు,సాగు నీటి కష్టాలు తీరనున్నట్లు స్పష్టం చేశారు. ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన సీఎం జగన్మోహన్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు. 6 వ తేదీ జగన్మోహన్ రెడ్డి ప్రాజెక్టును జాతికిఅంకితం చేయనున్నట్లు చంద్రశేఖర్ తెలిపారు.అంతేకాకుండా ఈప్రాంత ప్రజల తాగు, నీటి కష్టాలు తీర్చే వెలుగొండ ప్రాజెక్టు కోసంసర్వస్వం కోల్పోయిన నిర్వాసితులను ఈ సందర్భంగా ఆయన అభినందించారు.6వ తేదీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కార్యక్రమం ను జయప్రదం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ పరమేశ్వర రెడ్డి, సబ్ కలెక్టర్ రాహుల్ మీనా, డిఎస్పీ బాల సుందరరావు, నాయకులు ఉడుముల శ్రీనివాసరెడ్డి,ఏరువ చలమారెడ్డి పాల్గొన్నారు.

# 25 వేల మందితో సిద్ధం సభకు సిద్ధం

అగ్ని న్యూస్, గిద్దలూరు: గిద్దలూరు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెసు పార్టీ ఇంచార్జ్ ,మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి ఆధ్వర్యంలో సిద్ధం సభకు వెళ్ళేందుకు సిద్ధంగా ఉన్నామని గిద్దలూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు స్పష్టం చేశారు. సోమవారం గిద్దలూరు లోని కుందురు రఘు కంటైనర్ వద్ద 6 మండలాలల వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నేతలతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సిద్ధం పోస్టర్ ను ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి తదితరులు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కెపి మాట్లాడుతూ ఎవ్వరూ ఇబ్బంది పడకుండా ఉండేందుకు బస్సులు ఏర్పాటు చేశామని , ఆయా మండలాల వారిగా ప్రతి ఒక్క కార్యకర్త, నేత తప్పనిసరిగా హాజరు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఆర్ డి రామకృష్ణ, కొమరోలు జడ్పీటీసీ సారె వెంకట నాయుడు,వైసీపీ నాయకులు, గిద్దలూరు మాజీ సర్పంచ్ శివాపురం సురేంద్ర,దమ్మల జనార్ధన్ ,శంకర్ నాయుడు,డేమ శ్రీరాములు, కౌన్సిలర్ మానం బాలిరెడ్డి ,తాటిచెర్ల సర్పంచ్ బాదం గోపాల్ , మాజీ ఎంపిటిసి వంశీధర్ రెడ్డి,ముళ్లపాడు ఎంపిటిసి బండారి నోవెల్, నాయకులు పెండేలా కిరణ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# పట్టణం లో జోరందుకున్న అన్నా ప్రచారం

రాష్ట్రంలో మరోసారి జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో వైయస్సార్ కాంగ్రెసు పార్టీఅధికారంలోకి వస్తుందని స్పష్టం చేశారు మార్కాపురం నియోజకవర్గం ప్రజలు నన్నుఆశీర్వదించి ఎమ్మెల్యే గా గెలిపించాలని కోరారు.పెత్తనం కోసం రాజకీయాల్లోకి రాలేదని, సేవకుడిగా ఉంటా అని అన్నారు. మీ అందరికీ నిత్యం అందుబాటులో ఉండే నన్ను ఆశీర్వదించి ఎమ్మెల్యే గా గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా మహిళలు హారతులు పట్టి స్వాగతం పలికారు. అన్నా చేపట్టిన ఎన్నికల ప్రచార కార్యక్రమం కు జనం నీరాజనం పలికారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల కృష్ణ, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటక సుబ్బారెడ్డి, పట్టణ అధ్యక్షుడు షేక్ ఇస్మాయిల్, కౌన్సిలర్ లు బుశ్శెట్టి నాగేశ్వరరావు,షెక్షా వలి, ప్రసాద్,సిరాజ్, శ్రీరాం సుంకయ్య,కో ఆప్షన్ మెంబర్ గుంటక వనజాక్షి చెన్నారెడ్డి, అమీరుల్లాఖాన్, ఎయంసీ డైరెక్టర్ మఖ్బుల్ బాష, నాయకులు ప్రమీల రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అన్నా తో ఆత్మీయ సమావేశం విజయవంతం







అగ్ని న్యూస్,మార్కాపురం: పట్టణంలోని తోట వారి బృందావనం అపార్ట్మెంట్, తులసి అపార్ట్మెంట్ సభ్యులు సోమవారం ఉదయం అన్నా తో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అన్నా రాంబాబు తనయుడుఅన్నా కృష్ణ చైతన్య హాజరయ్యారు. అపార్ట్మెంట్ కమిటీ అధ్యక్షులు వేముల సుబ్బారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు తోట సత్యనారాయణ,మునిసిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ, ఎయంసీవైస్ చైర్మన్ పానుగంటిమురళీ ,వైకాపా వాణిజ్య విభాగంప్రధాన కార్యదర్శి తడికమళ్ళ బాలుడు, కౌన్సిలర్ బుశ్శెట్టి నాగేశ్వరరావు, రంగయ్య తదితరులు పాల్గొన్నారు. అపార్ట్మెంట్ వాసులు మా కుటుంబ సభ్యులు అని,మీ ఇంట్లో మనిషి అని గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని వక్తలు పేర్కొన్నారు. అన్నా రాంబాబువిజయానికి కృషి చేస్తామని సభ్యులు స్పష్టం చేశారు.

## వైఎస్సార్ ఆసరా పేదలకు భరోసా

## - కేపీ నాగార్జున రెడ్డి





అగ్ని న్యూస్,గిద్దలూరు: వైఎస్సార్ ఆసరా పేదలకు భరోసా అని గిద్దలూరు సమన్వయకర్త, మార్కాపురం ఎమ్మెల్యే కుందూరు నాగార్జున రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని మార్కెట్ యార్డ్ లో ఏర్పాటు చేసిన గిద్దలూరు,రాచర్ల,కొమరోలు మండలాల వైస్సార్ ఆసరా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా నాగార్జున రెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్ ఆసరా పేదలకు భరోసా అని చంద్రబాబు పాలన ఏపీకి శాపమైంది అన్నారు. చంద్రబాబు పాలనలో ప్రజలకు ఒక్క ఆసరా లేదు, ఒక భరోసా లేదని, కోట్లాది జనం దిక్కులు చూస్తున్న దుస్థితి ఉండేదని,అలాంటి సమయంలో నేనున్నాను..నేను విన్నాను అంటూ జగనన్న రావడంతో ఏపీలో పేద ప్రజలకు ప్రాణం లేచొచ్చిందని ఆయన పేర్కొన్నారు. గిద్దలూరు రాచర్ల, కొమరోలు మండలాలకు సంబంధించిన మహిళ సంఘాలకు వైస్సార్ ఆసరా చెక్కులను పంపిణి చేశారు. గిద్దలూరు ప్రాంతానికి 5,51, 64,000 కోట్లు, రాచర్లకు 5,19,77,000 కోట్లు, కొమరోలు కు 5,25,64,000 రూపాయలు చెక్కులను పంపిణి చేశారు.అనంతరం వైయస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో మూడు మండలాల ఎంపీపీలు,జడ్పీటీసీలు, సర్పంచులు, ఎంపీటీసీలు ప్రజా ప్రతినిధులు పగడాల శ్రీరంగం, సిఆర్ఐ మురళి, ఆకివీడు రంగారెడ్డి, కొమరోలు నాయుడు, వైసిపి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.



## 100 కుటుంబాలు టిడిపి లో చేరిక

అగ్ని న్యూస్,ఒంగోలు: నగరంలోని పార్టీ కార్యాలయం నందు ఒంగోలు నగరానికి చెందిన 100 కుటుంబాల వారు తెలుగు దేశం పార్టీ లో చేరారు. పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దామచర్ల జనార్ధన్, వారికి కండువాలు కప్పి టిడిపి లోకి స్వాగతం పలికారు.వైసీపీ నాయకులు నెలకుర్తి శ్రీనివాసరావు (బొట్టు శ్రీను),వేమూరి సుబ్బారావు, దుబాయ్ వెంకటేశ్వర్లు, మేకల శివ, చెక్కల బ్రాహ్మయ్య, మోతూకూరి నరేష్, షేక్ జానీ, కారుమూరి తిరుపతి రెడ్డి లు దామచర్ల జనార్ధన్ సమక్షంలో టీడీపీలో చేరారు.ఈ కార్యక్రమంలో నగర కమిటీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వెలిగొండ ప్రాజెక్టు జాతికి అంకితం చేస్తున్నా అనడం హాస్యాస్పదం

### - సిఎంను అడ్డుకుంటాం

### - బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి పివి కృష్ణారావు




అగ్ని న్యూస్,మార్కాపురం: వెలిగొండ ప్రాజెక్టును జాతికి అంకితం చేసేందుకు వస్తున్నానని సి యం జగన్ మోహన్ రెడ్డి అనడం హాస్యాస్పదం అని బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి పివి కృష్ణారావు అన్నారు.మార్కాపురం పట్టణంలోని దోర్నాల బస్టాండ్ లో గల భారతీయ జనతా పార్టీ కార్యాలయం నందు సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పివి కృష్ణారావు మాట్లాడుతూ ఈనెల ఆరవ తేదీన వెలుగొండ ప్రాజెక్టును ప్రారంభించేందుకు వస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని అడ్డుకుంటామనితెలిపారు.ప్రాజెక్టు పనులు పూర్తి కాకుండా, ముంపు గ్రామాల ప్రజలకు పరిహారం ఇవ్వకుండా, వచ్చి ఎలా ప్రారంభిస్తారని ఆయన ప్రశ్నించారు. ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో ప్రజలను మభ్య పెట్టేందుకే కేవలం ఈ ప్రారంభోత్సవం చేస్తున్నారని ఆయన ఎద్దేవ చేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కో కన్వీనర్ దేవిశెట్టి చంద్రశేఖర్, జిల్లా అధికార ప్రతినిధి పొట్టి సుబ్బారావు, జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు మద్దెల లక్ష్మీదేవి, ఓబీసీ రాష్ట్ర నాయకులు రాజా శ్రీకాంత్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లం సుబ్బారెడ్డి, బిజెపి నాయకులు కామేష్,ఏవి సుబ్బారావు పాల్గొన్నారు.



## అక్రమంగా మద్యం అమ్మితే కఠిన చర్యలు

అగ్ని న్యూస్,బేస్తవారిపేట: అక్రమంగా మద్యం అమ్మితే కఠిన చర్యలుంటాయని ఎస్సై నరసింహారావు హెచ్చరించారు.మండలంలోని గంటాపురం గ్రామంలో సోమవారం అక్రమంగా మద్యం అమ్ముతున్న వ్యక్తిని బేస్తవారిపేట పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అదుపులోకి తీసుకున్న వ్యక్తి నుండి 52(180ఎం.ఎల్) క్వార్టర్ మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు.ఈ సందర్భంగా ఎస్సై బి.నరసింహారావు మాట్లాడుతూ తన పరిధిలో అక్రమంగా మద్యం అమ్మిన లేదా తరలించిన చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని తెలిపారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## నేడు సిద్ధం సన్నాహక సభ - ఎమ్మెల్యే కేపీ




అగ్ని న్యూస్,గిద్దలూరు: నియోజకవర్గ ఇంచార్జి, శాసన సభ్యులు కే పి.నాగార్జున రెడ్డి నేటి ఉదయం పట్టణంలోని కొత్తపట్నం రెస్టారెంట్ ఎదురు రఘు కంటైనర్ వద్ద గిద్దలూరు నగర పంచాయతీ సిద్ధం సన్నాహక మీటింగ్ కార్యక్రమమునకు హాజరవుతారని గిద్దలూరు నియోజకవర్గ ఇన్చార్జి కార్యాలయం తెలిపింది ఉదయం 10 గంటలకు కంభం, అర్ధవీడు, బేస్తవారిపేట, మండలాలకు సంబంధించి బృందావన్ ఫంక్షన్ హాల్ లో జరిగే ఆసరా కార్యక్రమమునకు హాజరై అనంతరం మధ్యాహ్నం 3 గం. లకు రాచర్ల మండల సిద్ధం సన్నాహక సమావేశమునకు హాజరవుతారని తెలిపారు. కంభం,అర్ధవీడు,బేస్తవారిపేట,మండల ముఖ్యనాయకులు,ఎంపీపీ లు,మాజీ ఎంపీపీ లు, జెడ్పీటీసీ లు,మాజీ జెడ్పీటీసీ లు, ఏ ఏం సి చైర్మన్స్, మాజీ ఏ ఏం సి చైర్మన్స్, స్టేట్ కార్పొరేషన్ డైరెక్టర్స్,మండల పార్టీ కన్వీనర్లు,మాజీ మండల పార్టీ కన్వీనర్ లు, జె.సి. యస్.కన్వీనర్ లు, సొసైటీ ప్రెసిడెంట్స్,ఎంపీటీసి లు,మాజీ ఎంపీటీసి లు, సర్పంచులు,మాజీ సర్పంచులు,వార్డు మెంబర్లు,సచివాలయం కన్వీనర్లు,గ్రామ పార్టీ అధ్యక్షులు, అనుబంధ విభాగాల అధ్యక్షులు,బూత్ లెవెల్ ఏజెంట్స్గృహ సారథులు,పార్టీ కార్యకర్తలు వై.యస్.ఆర్.అభిమానులు మరియు జగనన్న అభిమానులు అందరూ హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు.

## నిరసన చేపట్టిన ఉపాధి హామీ సిబ్బంది



అగ్ని న్యూస్, త్రిపురాంతకం: త్రిపురాంతకం మండలంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద నల్ల రిబ్బన్లు ధరించి ఉపాధి హామీ పథకం సిబ్బంది నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వ తమపట్ల దారుణంగా వ్యవహరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ సుజాత తదితరులు పాల్గొన్నారు.



## సి యం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్,ఎస్పి

అగ్ని న్యూస్, దోర్నాల: ఈ నెల 6న రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా రాక దృష్ట్యా భద్రతా ఏర్పాట్లను సోమవారం జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఎస్పి పరమేశ్వర రెడ్డి,ఎస్ ఎస్ జి అధికారులతో కలిసి పరిశీలించారు. అడ్వాన్స్ సెక్యూరిటీ లైజన్ (ఏఎస్ఎల్) ద్వారా ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాల్లో పూర్తిస్థాయి భద్రతా ఏర్పాట్లని పర్యవేక్షించారు.పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్ట్ రెండవటన్నెల్ నిర్మాణం పూర్తయి దానిని జాతికి అంకితం చేయుటకు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి రానున్న నేపథ్యంలో జిల్లా అధికారులు పరిశీలించారు. పెద్ద దోర్నాల మండలం, కొత్తూరు గ్రామ సమీపంలో అడ్వాన్స్ సెక్యూరిటీ లైజన్ (ఏఎస్ఎల్) నిర్వహించి అక్కడ అన్ని భద్రతా ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు.ఈ కార్యక్రమంలో భాగంగా అధికారులు ముఖ్యమంత్రి హెలికాప్టరు దిగేందుకు ప్రత్యేకంగా నిర్మించిన హెలిప్యాడ్ ఏరియా వద్ద భద్రతా ఏర్పాట్లను సి యం కాన్వాయ్ కి సంబంధించి మార్గమును, వీఐపీల వాహనాల రాక, సామాన్య ప్రజలు వచ్చు,వెళ్ళు మార్గాలను, వాహనాల ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, పార్కింగ్ ఏరియా, పైలాన్ నిర్మాణ పనులను, సొరంగం ప్రాంతము, చుట్టూ ఉన్న పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించి మిగిలిన ఏర్పాట్లను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. బ్యారికేడ్ల ఏర్పాటు, బందోబస్తు మరియు భద్రత ఏర్పాట్లు సమీక్షించి అధికారులకు పలు సూచనలు తెలిపారు.హెలిప్యాడ్ వద్ద ఏర్పాట్లు, పైలాన్ పనులు, టన్నెల్ వద్ద అన్ని పనులు చక్కగా ఏర్పాటు చెయ్యాలని, అన్ని శాఖల అధికారులు, సిబ్బంది ఎలాంటి సమస్య రాకుండా సమన్వయంతో పనిచేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.సీఎంపర్యటన సజావుగా జరిగేలా కట్టుదిట్టమైన భద్రతా చర్యల్లో ఎలాంటి లోటుపాట్లు లేకుండా బందోబస్త్ ఏర్పాట్లు చేయాలని, అధికారులు, ముఖ్య నాయకుల వాహనాలకు, ఇతరుల వాహనాలకు పార్కింగు స్థలాలు ఏర్పాటు చేయాలని, ట్రాఫిక్ కూడా ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని, ఇతర శాఖల సమన్వయంతో అన్ని చర్యలు చేపట్టాలని, ముఖ్యమంత్రి పర్యటనలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా అత్యంత పకడ్బందీగా భద్రతా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. అటవీ ప్రాంతం కాబట్టి ఎవరైనా అనుమానిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు తెలియచేయాలని ప్రజలను కోరారు.వారి వెంట మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా, (అడ్మిన్) కె.నాగేశ్వర రావు, ఎస్ ఎస్ జి డిఎస్పీ ప్రసాద్, మార్కాపురం డిఎస్పీ బాలసుందరరావు, ఎఆర్ డీఎస్పీ చంద్ర శేఖర్, వై పాలెం వైఎస్సార్ సిపి ఇంఛార్జి తాటిపర్తి చంద్రశేఖర్, మార్కాపురం ట్రైనీ డీఎస్పీ, సీఐలు, ఆర్ఐలు,ఎస్సైలు, ఇతర శాఖల అధికారులు ఉన్నారు.

## ఇంజినీరింగ్ అసిస్టెంట్లకు ఎంఎస్ఎంఈ సర్వే పై అవగాహన



అగ్ని న్యూస్, మార్కాపురం:మండలంలో ఎంఎస్ఎంఈ సర్వేకు సంబంధించి ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో యంపిడిఓ తోట చందన సమావేశం నిర్వహించారు. మండలంలో మొత్తం 1040 సంస్థలను ఇంజినీరింగ్ అసిస్టెంట్లు సర్వే చేయాల్సి ఉందనీ, ప్రభుత్వం ప్రకారం, తయారీ, సేవ, వాణిజ్యం మరియు రిటైల్ వ్యాపారాలు లోనూ ఏం ఎస్ ఏం ఈ లను సర్వే ద్వారా గుర్తించి, వాటిని డిజిటల్ ఫార్మాట్ లోకి తీసుకురావాలనే లక్ష్యంతో ఏం ఎస్ ఏం ఈ ల కోసం బలమైన, సమగ్రంగా ప్రణాళికాబద్ధమైన కార్యక్రమం ఇప్పుడు ఆవశ్యకమని ప్రభుత్వ ఆదేశాలు అని చందన పేర్కొన్నారు. డిజిటల్ ప్లాట్ ఫారమ్పైకి వాటిని ఉదయం పోర్టల్,ఉదయంఅసిస్ట్ క్రింద నమోదు చేసుకొంటె , తద్వారా వారు క్రెడిట్ సపోర్ట్ సిస్టమ్లోకి ప్రవేశించడానికి వీలు ఉంటుంది. ఈ పనిని ఏ పి ఏం ఎస్ ఏం ఈ డెవలప్మెంట్ కార్పొరేషన్ చేపడుతుంది అని యం పి డి ఓ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పరిశ్రమల ప్రమోషన్ బోర్డు అధికారులు ధనలక్ష్మమ్మ పాల్గొని ఇంజినీరింగ్ అసిస్టెంట్ల సందేహాలు నివృత్తి చేసారు.

## విజయవంతం గా సాగుతున్న ఇంటింటికి జనసేన



అగ్ని న్యూస్, మార్కాపురం: పట్టణం లోని పూల సుబ్బయ్య కాలనీ, శివాజి నగర్, అయోధ్య రామాలయం వీధి, తర్లుపాడు గ్రామం నందు ఇంటింటికి జనసేన కార్యక్రమం సోమవారం నిర్వహించారు.వచ్చే ఎన్నికల్లో జనసేన,టీడీపి ఉమ్మడి అభ్యర్థిని గెలిపించాలని, అలాగే రానున్న ఎన్నికల్లో జనసేన పార్టీ కార్యచరణ గురించి ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొందిలి కాశీరామ్ సింగ్, జిల్లా కార్యదర్శి శిరిగిరి శ్రీనివాసులు, పిన్నెబోయిన శ్రీనివాసులు, పసుపులేటి నరసింహులు, బొందిలి బాలాజి సింగ్, ఇ.వెంకటేశ్వర్లు, నారాయణ, అనిల్ సింగ్,చరణ్ సింగ్,జానకి రామ్,ఆది నారాయణ, చలపతి, సాయి, శివ సింగ్, సంగటి.వెంకటేశ్వర్లు, షఫీ, వన్నెబోయిన బ్రహ్మం, ఆది, పి.రాముడు, జే.వెంకటేశ్వర్లు, ఎ.అంకయ్య, వీర మహిళలు పూజా.లక్ష్మీ, బొందిలి.బాలబాయి, సురే. సువర్ణ, సుబ్బులు, శ్రీలీల,షేక్.నూర్జహాన్, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులు పుస్తకాలను వినియోగించుకోవాలి



### తెలుగు అకాడమీ ఏపీపీఎస్సీ పోటీ పరీక్షల పుస్తకాలు అందజేత

అగ్ని న్యూస్,మార్కాపురం: పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులు పుస్తకాలను వినియోగించుకోవాలని గ్రూప్ వన్ స్టేట్ ఫస్ట్ ర్యాంకర్, ప్రస్తుత సబ్ కలెక్టర్ ఆకుల వెంకట రమణ కోరారు. పట్టణంలోని ఎల్ ఐ సి ఆఫీస్ సమీపంలో ఆకుల వెంకట రమణ సబ్ కలెక్టర్, బద్వేలు వారిచే స్వచ్ఛందంగా విద్యార్థుల పోటీ పరీక్షల ఆధ్వర్యంలో నడప బడుతున్న ఈక్వాలిటీ ఎంపవర్మెంట్ సెంటర్ కు టీచర్ కదం శ్రీనివాసరావు సుమారు మూడు వేల రూపాయలు పైగా విలువగల 9 తెలుగు అకాడమీ వారిచే ముద్రించబడిన పుస్తకాలను ఆకుల వెంకటరవణకి అందజేశారు. ఈ సందర్భంగా పుస్తక దాత టీచర్ కదం శ్రీనివాసరావు మాట్లాడుతూ రమణ పేద విద్యార్థుల ఉపయోగార్థం సంస్థను ఏర్పాటుచేసి మంచి వసతులు కల్పించడం తనకు చాలా ఆనందం గా కొనియాడారు. ఈ పుస్తకాలను వీరి అన్న ప్రొఫెసర్ కదం నాగేశ్వరరావు మాజీ రెక్టార్, శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ అనంతపురం,వారిచే రచించబడినవనీ ఇంకా దాతలు ముందుకు వచ్చి సంస్థకు ఆర్థిక సహకారాలను అందజేయాలని కోరారు. సంస్థ అధినేత ఆకుల వెంకట రమణ మాట్లాడుతూ పుస్తకాల దాత కదం శ్రీనివాసరావు కు అభినందనలు తెలియజేశారు. ఇదే సంస్థలో ప్రతినిదులైన ముత్యాల నారాయణ, కదం శ్రీనివాసరావు కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆకుల వెంకట నరసింహారావు, కుందూరు వెంకట నాగిరెడ్డి, మాజీ లెక్చరర్, సాధన కాలేజ్, షేక్ మునీర్ భాష ఇంగ్లీష్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.







## ఇళ్ల పట్టాల పంపిణీలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలినేని

అగ్ని న్యూస్, ఒంగోలు: పట్టణంలోని 3వ డివిజన్ లో గల బలరాం కాలనీ,పోనుగు బాటి కాలనీ సచివాలయం పరిధి లో జగనన్న ఇళ్ల పట్టాలు పంపిణీ కార్య క్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథులుగా ఒంగోలు శాసనసభ్యులు బాలినేని శ్రీనివాసరెడ్డి,వారి సతీమణి బాలినేని సచీదేవి, నగర మేయర్ గంగాడ సుజాత, బాలినేని ప్రణీత్ రెడ్డి,వారి సతీమణి బాలినేని కావ్య పాల్గోని వారి చేతుల మీదుగా లబ్దిదారులకు పట్టాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం 3వ డివిజన్ కార్పొరేటర్ గండు దన లక్ష్మి ,గండు మధు,తెల్లపల్లి ధన లక్ష్మి, గాంధీ అధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ నాయకులు,సచివాలయం సిబ్బంది,వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



## టీడీపీ లో చేరిన 50 వైసీపీ కుటుంబాలు

అగ్ని న్యూస్, పొదిలి: మండలంలోని మూగచింతల గ్రామంలో 50 వైసీపీ కుటుంబాలు మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ గత ఎన్నికల్లో వైసిపి పార్టీ తమ ఓట్లు దండుకొని గ్రామాల అభివృద్ధిని పూర్తిగా పక్కన పెట్టేసారని, కందుల నారాయణ రెడ్డి తోనే వెలుగొండ ప్రాజెక్టు పూర్తి అవుతుందని, మార్కాపురం జిల్లా సాధన సాధ్యమని, మార్కాపురం నియోజకవర్గం అభివృద్ధి అవ్వాలంటే ఒక్క కందుల నారాయణ రెడ్డి తో సాధ్యమని భావించి తెలుగదేశం పార్టీలో చేరుతున్నామని అన్నారు. ఈ సందర్భంగా కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో చేరుతున్న వారు ఇక మీదట తెలుగుదేశం కార్యకర్తలని వారికి ఏ అవసరం వచ్చినా వారిని ఆదుకుంటాను అని అన్నారు. తెలుగుదేశం పార్టీ లో చేరినవారిలో గుమ్మళ్ళ సుబ్బారావు, కిలారి శ్రీనివాసులు, బత్తినేని హరిబాబు,గజ్జ ఏలీయా, వేల్పుల ఏసేబు, బండారు పెద్ద సుబ్బారావు, వేల్పుల లేవి, అన్నవరపు ఆంజనేయులు,గజ్జ దేవయ్య, నలబోతుల నాగేశ్వరరావు, నల్లబోతుల సుబ్బారావు, నలబోతుల శ్రీను, నల్లబోతుల చెంచురామయ్య, నాలబోతుల పుల్లయ్య,కోలా శేఖర్, తిరగబత్తిన చిరంజీవి, జనుమాల శివ, తిరగబత్తిన శాంతి రాజు, బండారు కృష్ణయ్య, కోలా రామాంజనేయులు, కోల చిరంజీవి, కళ్ళు రాజేష్, వేల్పుల జకరయ్య, వేల్పుల షద్రక్, కొర్రపాటి సుబ్బారావు,కొర్రపాటి చిన్న, తిరగాబత్తిన వెంకట చెన్ను,వంగపాటి గురవయ్య, వంగపాటి యోగేశ్వరరావు, వంగపాటియోగయ్య, తిరగబత్తిన శ్రీను,జనుమాల ప్రసాదు, వేమ శ్రీను, వేమ నానయ్య, వేల్పుల బాజీ బాబు మొదలగు 50 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పొదిలి మండల తెలుగుదేశం నాయకులు,పొదిలి పట్టణ తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.




# అన్ని రంగాల్లో మహిళలు పురుషులతో సమానంగా పోటీ పడాలి




## - రాష్ట్ర బీజేపీ మైనార్టీ మోర్చా అధ్యక్షులు షేక్ బాజి

అగ్ని న్యూస్, ఒంగోలు: సమాజంలో పురుషుడితో పాటు మహిళల కూడా సమానమైన స్థానంలో ఉండాలని దానికోసం మహిళలు ఆర్థిక సామాజిక రాజకీయ రంగాల్లో ముందుండాలని భావించి మహిళల రక్షణ ఆర్థిక భరోసా కల్పించడానికి ప్రధాని నరేంద్ర మోడీ ఎన్నో విలువైన పథకాలను రూపొందించి అమలు చేస్తున్నారని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర మైనార్టీ మోర్చా అధ్యక్షులు షేక్ బాజీ పేర్కొన్నారు. సోమవారం సింగరాయ కొండ మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి బి విజయ రావు ఆధ్వర్యంలో "రన్ ఫర్ నేషన్ – రన్ ఫర్ మోడీ" పేరిట ఏర్పాటు చేసిన "నారీ శక్తి వందన్ మారథాన్" 2కె వాక్ కు జిల్లా బిజెపి అధ్యక్షులు పి వి శివారెడ్డి, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు మలినేని గీతాంజలి తో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరై రన్ ప్రారంభించారు. పాకాల రైల్వే గేట్ వద్ద ప్రారంభమైన 2కె వాక్ స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద ముగించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం మహిళల ఆరోగ్యం ఆర్థిక స్వావలంబన కోసం ఎన్నో పథకాలను రూపొందించారని వానిని ప్రతి మహిళ ఉపయోగించుకొని కుటుంబము ఉంటున్న ఊరు రాష్ట్రము దేశానికి తమ శక్తిని చూపాల్సిన అవసరం ఉందని సమాజంలో పురుషులతో సమానంగా స్త్రీ అన్ని రంగాల్లో దూసుకుపోతున్నారని అదే విధంగా రాజకీయాలలో రాణించాలని ప్రస్తుత రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ల స్ఫూర్తితో ముందడుగు వేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి రవి శంకర్, మహిళా జిల్లా ఇంచార్జ్ తీగల సత్యవతి, జిల్లా కార్యదర్శి కోటేశ్వరి, జ్యోతి, తిరుమల, కృష్ణవేణి, మద్దు అరవింద లక్ష్మి, సుల్తాన్, లక్ష్మి, అజంతా, కుమారి, ప్రియరాధిక, నాయకులు బాలకోటయ్య, కుంచాల ప్రసాదు, పెరిక లక్ష్మణ్, మహేషు, రాజశేఖర్, వెంకట శివ, అల్లరి రామయ్య, ధనిశెట్టి రాము నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



RK అగ్ని న్యూస్ The Power Of Truth
05 మంగళవారం, మార్చి 2024

# ముగ్గురు వార్డ్ మెంబర్లు రాజీనామా

అద్దె ఇంట్లో ఉండాల్సిన పరిస్థితి ఉన్నది, మా వార్డు ప్రజలకు ఇంకా ఏమి సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు.

## - వైసిపీ లో భగ్గుమంటున్న విభేదాలు
## - అన్నా కు తలనొప్పి పుట్టిస్తున్న మండల రాజకీయాలు

తర్లుపాడులో వైసిపీ నాయకుల వర్గ విభేదాలు రోజు రోజుకు భగ్గుమంటున్నాయి.దీనితో మార్కాపురం ఇంచార్జీ అన్నా రాంబాబు కు ఎదురీత కానున్నది. తర్లుపాడు ఎంపీపీ భర్త సూరెడ్డి రామసుబ్బారెడ్డి వ్యతిరేక వర్గం ఆయనపై తీవ్రంగా విరుచుకు పడుతుంది. పార్టీని నమ్ముకుని కొన్ని సంవత్సరాలుగా పార్టీకి సేవ చేసిన నాయకులకు సంక్షేమ పథకాల్లో మొండి చెయ్యి చూపించి అనర్హులకు ఇష్టారాజ్యంగా కట్టపెడుతున్నారని గణేష్ రెడ్డి యూత్ వర్గం తీవ్రంగా వ్యతిరేకిస్తుంది. ఈయన చేసిన అవినీతి అక్రమాలపై స్వయంగా 50 మంది యువకులు పిర్యాదు చేశారు.ఎంపీపీ భర్తకు ప్రాధాన్యత ఇస్తే మేము పార్టీకి వ్యతిరేకంగా చేస్తామన్నారు.దీంతో అన్నా రాంబాబు సందిగ్ధంలో పడ్డారు.పార్టీ గెలుపుకు మీరు కస్టపడి పనిచేస్తే ఎవరి ప్రమేయం లేకుండా మీకు కూడా తగిన ప్రాధాన్యత ఇస్తానని హామీ ఇచ్చారు. తర్లుపాడు లో ఎంపీపీ భర్త సూరెడ్డి సుబ్బారెడ్డి కి వ్యతిరేకం గా ఒకేసారి ముగ్గురు వార్డ్ మెంబర్లు రాజీనామా చేయడంతో ప్రజల్లో చర్చనీయంగా మారింది. ఈ రాజీనామా పర్వాలు మరో ముగ్గురు వార్డ్ మెంబర్లు కూడా కొనసాగించొచ్చు అని చర్చ జరుగుతుంది. రెండు వర్గాలను కలిసి కట్టుగా అన్నా రాంబాబు పని చేయించుకుంటాడో లేదో వేచి చూడాల్సిందే.


# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే అన్నా



అగ్ని న్యూస్,మార్కాపురం: పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే అన్నా రాంబాబు సోమవారం శంకుస్థాపన చేశారు. 9వ వార్డు లో గుండ్లకమ్మ కెనాల్ పై 30 లక్షలతో బ్రిడ్జి నిర్మాణం, 19వ వార్డు లో 10 లక్షలతో నూతనంగా నిర్మించ బోతున్న డ్రైనేజ్ కాలువకు ఎమ్మెల్యే అన్నా శంకుస్థాపన చేశారు. 22వ వార్డులో పది లక్షలతో డ్రైనేజ్ కాలువ మెటల్ రోడ్డుకు శంకుస్థాపన చేశారు . ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బాల మురళి కృష్ణ, వైస్ చైర్మన్ అంజమ్మ శ్రీనివాస్, కౌన్సిలర్ లు డాక్టర్ కనకదుర్గ, సిరాజ్,కో ఆప్షన్ మెంబర్లు గుంటక వనజాక్షి చెన్నారెడ్డి,అమీరుల్లాఖాన్ మున్సిపల్ కమిషనర్ కిరణ్ , శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయం దర్మకర్త గోపాలుని హరిహరరావు, శివాలయం చైర్మన్ వాలిచర్ల కేశవరావు, వైఎస్ఆర్ సిపి నాయకులు కాటం వెంకట రమణ యాదవ్,రోజ్ లిడియా,కార్యకర్తలు పాల్గొన్నారు.




Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)




**అన్నా రాంబాబు**

గిద్దలూరు శాసనసభ్యులు,
మార్కాపురం నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త

Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)